www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 19 అక్టోబర్ 2024
5
వైఎస్ఆర్

తెలుగు సాహితీ కళాజాతాకు ఆవుల వెంకట్‌కు ఆహ్వానం

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రపంచ తెలుగు సాహితీ కళాజాతాకు సిక్స్ అధ్యాపకులు ఆవుల వెంకట్‌కు ఆహ్వానం అందింది. అంతర్జాతీయ ప్రమాణాలు గల సాహిత్య సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ, శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా తాడేపల్లిగూడెంలో ఈనెల 19, 20 తేదీల్లో నిర్వహించే కళాజాతా కార్యక్రమానికి బాలికల పాఠశాలలోని ప్లస్-2లో పని చేస్తున్న ఆవుల వెంకట్ ఎంపికయ్యారు. కళా వేదిక అంతర్జాతీయ ఛైర్మన్ కత్తి మండలి ప్రతాప్ ఆధ్వర్యంలో దాదాపు 500 మంది కవులు, కళాకారులు, తమ సాహితీ ప్రదర్శనలు, కవిత గానాలు ప్రదర్శించనున్నారు.

మృత్యువుకు దారులు

- మృత్యుంజయకుంట, శివానందపురం రోడ్లు అధ్వానం
- ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలు
- సిమెంట్ రోడ్డుకు నోచని వైనం
- పట్టని కార్పొరేషన్ అధికారులు

గుంతల మయంగా ఉన్న మృత్యుంజయకుంటలోని రోడ్డు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని మురికివాడల్లో నివసిస్తున్న పేదలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో కార్పొరేషన్ అధికారులు, పాలక పాలకులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఆర్‌టిసి బస్టాండ్ నుంచి స్పిన్నింగ్ మిల్ సర్కిల్ నుంచి సైనిక సంక్షేమ భవన్, మృత్యుంజయకుంటకు వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉంది. వర్షం లేని సమయంలో ఈ రోడ్డుపై వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి. ఇక వర్షం వచ్చి రోడ్లపై నీరు నిలిస్తే ఆ ప్రయాణం నరక ప్రాయం. మృత్యుంజయకుంట ఏర్పడి దాదాపు 20 ఏళ్లైనా అవుతున్నా సిమెంట్ రోడ్డుకు నోచుకోలేదు. వేలకు వేలు పన్నులు వసూలు చేస్తున్న కార్పొరేషన్ రోడ్డు వేయడంలో వైఫల్యం చెందింది. సైనిక సంక్షేమ భవన్ నుంచి మృత్యుంజయ కుంట వరకు రోడ్డు వేయాలని కార్పొరేషన్, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ స్థానిక ప్రజలతో పాటు సిపిఎం నాయకులు తిరుగుతూ ఉన్నా ఫలితం లేకుండా పోయింది. మృత్యుంజయ కుంట మొత్తం రోడ్లు వేయాలంటే నిధులు లేవనుకుంటే కనీసం సైనిక సంక్షేమ భవన్ వద్ద నుంచి డోర్ నంబరు 42/850 నుంచి 42/863-6 వరకు రోడ్డు వేయాలని మున్సిపల్ నుంచి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు అటువైపుకూడా చూసిన దాఖలాలు లేవు. సెప్టెంబర్ 25 సిపిఐయం జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య కలెక్టర్‌కు ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందించారు. అయినా ఫలితం లేకుండా పోయింది. ఇటీవల కురిసిన వర్షానికి మట్టి రోడ్లపై నీరు నిలిచి స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే రోడ్డు వేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

రిమ్స్ రోడ్డు నుంచి శివానందపురం మీదుగా రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లే రహదారి వర్షానికి గుంతలమయమైపోయింది. వాహనదారులు, పాదచారులు, స్కూల్ వ్యాన్, విద్యార్థులు, వృద్ధులు, మహిళలు ఈ రోడ్డుపై నుంచి వెళ్లాలంటే తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి రోడ్డు గుంతలమయమైపోయాయి. వర్షం నీరు రోడ్లపైన ఉన్న గుంతల్లో నిలిచిపోయాయి. రిజిస్ట్రేషన్ నిమిత్తం స్థలాల కొనుగోలు దారులు, అమ్మకం దారులు ఈ రోడ్డు వెంబడి వెళ్లాలి. వెంటనే రోడ్డు వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

రోడ్డు వేయండి..

శివానందపురంలో రోడ్డు వేసి స్థానిక ప్రజలను ప్రమాదాల బారి నుంచి కాపాడండి. చినుకుపడితే రోడ్లు చిత్తడైపోయి, నీళ్లు నిలుస్తున్నాయి. ఎక్కడ గుంతలు ఉన్నాయో ఎక్కడ లేవో అర్థం కాని పరిస్థితి నెలకొంది. కొత్తరోడ్డు వేసేందుకు నిధులు మంజూరయ్యే వరకు తాత్కాలిక రోడ్డు వేసి ప్రమాదాల నుంచి కాపాడాలి. - ఓబులమ్మ, శివానందపురం,కడప.

రోజూ అవస్థలే..

శివానందపురం రోడ్డు గుంతలమయమైన కారణంగా స్థానికంగా ఉన్న తమకు వెళ్లాలంటే రోజూ అవస్థలు పడాల్సిందే. ఇప్పటికే చాలా ప్రమాదాలు జరిగాయి. వెంటనే రోడ్డు వేసి సమస్యను పరిష్కరించాలి. - స్వరూప, శివానందపురం, కడప నగరం.

మృత్యుంజయకుంటను చూడండి..

వర్షం వస్తే ఎలాంటి పరిస్థితి ఉందో ఒకసారి కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు చూడండి. రోడ్డు వేయాలని పలుమార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి విన్నవించినా ప్రయోజనం లేదు. తీరుమారకుంటే ఆందోళన తప్పదు. - కె.శ్రీనివాసులురెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు కడప.

రోడ్డు వేయమంటే స్పందన కరువు..

మృత్యుంజయకుంటలోని 42/850 డోర్ నంబరు నుంచి 42/863-6 వరకు రోడ్డు వేయాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా స్పందన కరువు. 3 సంవత్సరాలు నుంచి వినతి పత్రాలు ఇస్తూనే ఉన్నాం. రోడ్డు మాత్రం మంజూరు చేయలేదు. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే రోడ్డు వేసి సమస్య పరిష్కరించండి. - వెంకటసుబ్బయ్య, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి, కడప.

సిమెంట్ రోడ్డుకు నోచని మృత్యుంజయకుంట

శివానందపురంలో రోడ్డుపై ఉన్న గుంతల్లో నిల్వ ఉన్న వర్షపు నీరు

నల్లబ్యాడ్జీలతో ఆర్‌టిపిపి

కాంట్రాక్టు కార్మికుల నిరసన

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎపి జెన్‌కోలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల ప్రధాన సమస్యలైన గ్రేడ్ చేంజ్, పిఆర్‌సి అరియర్స్, సర్వీస్ ఇన్సెంటివ్ పునరుద్ధరించాలనే డిమాండ్స్ మీద యాజమాన్యం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఎపిఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం సిపిఎం మండల పరిధిలోని ఆర్‌టిపిపిలో కాంట్రాక్టు కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎపి ఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస సుబ్బిరెడ్డి, యూనియన్ ఆర్‌టిపిపి ప్రాంతీయ అధ్యక్ష, కార్యదర్శులు వి.గంగయ్య, డి.పుల్లారెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను అనేకమార్లు ఎపి జెన్‌కో యాజమాన్యం దృష్టికి తెచ్చామని, అయినా స్పందన లేదన్నారు. కార్మికుల సమస్యల మీద విద్యుత్ మంత్రి కలిసి విన్నవించినా ఫలితం లేకపోవడంతో నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలుపుతున్నామని పేర్కొన్నారు. 2022లో జరగాల్సిన వేతన సవరణ 16 మాసాలు ఆలస్యంగా 2023 ఆగస్టులో వేతన సవరణ మాత్రమే చేసి అరియర్స్‌ను ఇవ్వలేదన్నారు. విద్యుత్ యాజమాన్యాలు కాంట్రాక్టు కార్మికుల విషయంలో నిర్లక్ష్యం చూపిస్తున్నాయని తెలిపారు. అరియర్స్, ఉద్యోగుల విషయంలో ఒకలా కాంట్రాక్టు కార్మికుల విషయంలో మరోలా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వేతన సవరణ 2022 ఏప్రిల్ నుండి వర్తింప చేసి పర్మినెంట్ ఉద్యోగులకు విడతల వారీగా పిఆర్‌సి అరియర్స్ బకాయిలు చెల్లిస్తున్నారని, కాని తక్కువ వేతనాలు పొందుతున్న కాంట్రాక్టు కార్మికులకు అరియర్స్ ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. అరియర్స్ ఇవ్వకపోవడం వల్ల ఒక్కో కార్మికుడు సుమారు రూ.లక్ష వరకు నష్టపోతున్నారని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో 2018 సంవత్సరంలో జరిగిన వేతన సవరణ పది సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న ప్రతి కార్మికుడికి సర్వీస్ ఇన్సెంటివ్ కింద నెలకు రూ.ఐదు వందల నుండి రూ.వెయ్యి ఇచ్చేవారని తెలిపారు. 2023లో గత ప్రభుత్వ హయాంలో దాన్ని కూడా తొలగించారని దాని వెంటనే పునరుద్ధరించాలని కోరారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమబాట పట్టడానికి వెనుకాడమన్నారు. కార్మికుల నిరసనకు ఎపి పవర్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఎస్.జి.శేఖర్ మద్దతు తెలిపారు. నిరసన కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మిక సంఘం నేతలు వెంకట రమణ, పవన్, రాజు, రమణయ్య, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న కాంట్రాక్టు కార్మికులు

ఆడపిల్లల శాతాన్ని పెంచాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి -కడప అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ

సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒకరూ కృషి చేయాలని, లింగ వివక్షతను చూపే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆర్‌డిఒ పి.జాన్ ఇర్వీన్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలోని థామస్ మన్రో సమావేశ మందిరంలో పిసి పిఎన్‌డిటి (గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షల నిర్మూలన) పై సమావేశం నిర్వహించారు. పిసి పిఎన్‌డిటి జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఉమ మహేశ్వర కుమార్ సంబంధిత అధికారులతో సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్ర ప్రియేట్ అథారిటీ (డిఎల్ ఎంఎంఎఎ) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ బాలికల లింగ నిష్పత్తిని బాలురతో పోలిస్తే బాలికల శాతం చాలా తక్కువగా ఉందన్నారు. ఈ అసమానతను తొలగించి సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలన్నారు. గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలకు కారకులైన వారికి చట్ట పరమైన శిక్షను ఉంటుందని తెలిపారు. లింగ వివక్షతపై వ్యతిరేకిస్తూ, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేసే వారికి పిసి పిఎన్‌డిటి కమిటీ అండగా వుంటుందన్నారు. డివిజన్ పరిధిలో అధికారులు, ఎన్‌జిఒలు, ప్రజలు అందరినీ భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు, భ్రూణహత్యాలు, గర్భస్రావాలు జరగకుండా ఆపాలని, అందుకోసం ప్రజల్లో విస్తృత ప్రచారం, అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా అంగన్వాడీ వర్కర్లు, ఎఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శిలకు ప్రధాన భాగస్వామ్యం కల్పించాలన్నారు. సమావేశంలో సభ్యులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలీసులతో వాగ్వివాదానికి దిగిన మహిళలు

మద్యం దుకాణం మూసేయాలని

మహిళల ఆందోళన

- పోలీసుల భద్రత నడుమ ప్రారంభం

ప్రజాశక్తి - ముద్దనూరు

నూతన పాలసీ ప్రకారం జిల్లా వ్యాపితంగా మద్యం దుకాణాలను ప్రారంభిస్తున్నారు. అందులో భాగంగా మండలానికి మంజూరైన రెండు దుకాణాల్లో శుక్రవారం స్థానిక నాలుగు రోడ్ల సమీపంలో ఏర్పాటు చేయబోయే 102 దుకాణాన్ని మహిళలు అడ్డుకున్నారు. ఎంపిటిసి లక్ష్మి కాంతమ్మ, జడ్‌పిటిసి ఉమాదేవి ఆధ్వర్యంలో సభ్యులు, మహిళలు భారీ ఎత్తున దుకాణం వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారని, వెంటనే మూసి వేయాలని, లేకపోతే ధర్నా చేస్తామని హెచ్చరించారు. ప్రధాన రహదారిలో ఇళ్ల మధ్య, మహిళలు అధికంగా ఉండే ప్రాంతాల్లో ఎలా మద్యం దుకాణం ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. జాతీయ రహదారికి 200 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేయడం దారుణమని వాపోయారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ మైనుద్దీన్ సిబ్బందితో కలసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళన కారులను సర్దిజెప్పే ప్రయత్నం చేశారు. ఇందులో భాగంగా దుకాణదారులకు, మహిళలకు వాగ్వివాదం చోటు చేసుకుంది. పరిస్థితిని ఉద్రికత్తంగా మారడంతో పోలీసులు దుకాణాన్ని మూసివేయించారు. కాసేపటి తరువాత పోలీసులు వారిని చెదరగొట్టి పరిస్థితి సద్దుమణిగాక దుకాణాన్ని ప్రారంభించారు.

ఎపిపిఎస్‌సి చైర్మన్‌ను నియమించాలి : డివైఎఫ్‌ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గడిచిన 4 నెలలు అవుతున్నా ఇప్పటివరకు ఎపిపిఎస్‌సి చైర్మన్ నియామకం లేకపోవడంతో ఉద్యోగాల నోటిఫికేషన్లు, రాత పరీక్షలు నిలిచిపోయిన పరిస్థితి నెలకొందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి వీరణాలశివకుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 3న చైర్మన్ పదవికి గౌతమ్ సవంగ్ రాజీనామా చేసినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం చైర్మన్‌ను నియమించలేదన్నారు. ప్రధానంగా ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేయాలన్నా, పరీక్షలు నిర్వహించాలన్నా ఎపిపిఎస్‌సి చైర్మన్‌పై కీలకంగా ఆధారపడి వుంటుందన్నారు. ఇప్పటికే గ్రూప్1, గ్రూప్2, డివైఇఒ పోస్టులకు ప్రిలిమ్స్ జరిగాయని, మెయిన్స్ పరీక్ష కోసం లక్షలాది మంది నిరుద్యోగ యువత ఎదురు చూస్తున్నారని చెప్పారు. జెఎల్, డిఎల్ పరిస్థితి అదే అన్నారు. కానిస్టేబుల్, ఎస్ఐ, డిఎస్‌సి అభ్యర్థులు కూడా ఉద్యోగాల భర్తీ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఇంత కీలకమైన పదవి ఖాళీ ఉండడం చేత నోటిఫికేషన్ల కోసం యువత ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చైర్మన్ ను నియమించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి తులసిశ్వర్ యాదవ్ పాల్గొన్నారు.

అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటాం : ఎస్‌పి

ప్రజాశక్తి - కడప అర్బన్

విధినిర్వహణలో వివిధ కారణాలతో పోలీసులు మృతి చెందడం బాధాకరమని, వారి కుటుంబ సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఎస్‌పి వి.హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో విధినిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన సౌకర్యాలు, అర్హులైన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల గురించి, కుటుంబ స్థితి గతులు, బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో డిపిఒ జ్యోతి, సూపరింటెండెంట్లు తులసీరామ్, శ్రీనివాస్ నాయక్, సురేష్, ఆర్ఐ టైటాస్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, విధి నిర్వహణలో మరణించిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'గ్రీవెన్స్ డే' .. పోలీసు సిబ్బంది సమస్యల పరి ష్కారం కోసం శుక్రవారం ఎస్‌పి వి.హర్షవర్ధన్ రాజు జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు 'గ్రీవెన్స్ డే' నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది బదిలీలు, వ్యక్తిగత, స్పౌస్, చిల్డ్రన్స్ మెడికల్ సమస్యల గురించి ఎస్‌పికి స్వయంగా విన్నవించుకున్నారు. సిబ్బంది సమస్యలకు పరిష్కారం చూపుతామని ఆయన భరోసా కల్పించారు.

సిబ్బంది సంక్షేమమే ధ్యేయం.. పోలీసు సిబ్బంది సంక్షేమమే ధ్యేయమని ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు పేర్కొన్నారు. గార్డు విధుల్లోని ఎఆర్ సిబ్బంది సంక్షేమంలో భాగంగా ఎస్‌పి శుక్రవారం సీలింగ్ ఫ్యాన్లు, బెడ్స్, వాటర్ డిస్పెన్సర్లు అందజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పోలీస్ సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించి జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా కృషి చేయాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి మురళీధర్, ఆర్ఐలు ఆనంద్, వీరేష్, శ్రీశైల రెడ్డి, టైటస్, ఆర్ఎస్ఐలు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవంబర్ 10 నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

ప్రజాశక్తి-కడప : కడప డిఎస్ఎ స్టేడియంలో నవంబర్ 10 నుండి 15 తేదీ వరకు అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆర్మీ రిక్రూట్‌మెంట్ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్/స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ 10, ట్రేడ్స్‌మెన్, అగ్నివీర్ 8 టిహెచ్ ట్రేడ్స్‌మెన్, 10 నవంబర్ 2024 నుండి 15 నవంబర్ 2024 వరకు గుంటూరు వారు, డిఎస్ఎ స్టేడియం కడపలో రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహించనున్నామని పేర్కొన్నారు. అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ 8వతరగతి ఉత్తీర్ణత సబ్జెక్ట్ ర్యాలీకి అడ్మిట్ కార్డులు పొందిన కర్నూలు, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, అనంతపురం, వైఎస్ఆర్ కడప, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, తిరుపతి, అన్నమయ్య, సత్యసాయి జిల్లాల అభ్యర్థులు తప్పనిసరిగా తీసుకురావాలిన్నారు. www.joinindianarmy. nic.in అప్లోడ్ చేసిన 12 ఫిబ్రవరి 2024 నాటి ర్యాలీ నోటిఫికేషన్ల ప్రకారం ర్యాలీ సైట్‌కు సంబంధించిన అన్నిపత్రాలు రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తిగా ఆటోమేటెడ్, పెయిర్, పారదర్శకంగా ఉంటుందిన్నారు. అభ్యర్థులు ఎవరైనా ఉత్తీర్ణత సాధించడానికి లేదా నమోదు చేసుకోడానికి సహాయం చేయగలరని క్లెయిమ్స్ స్టేట్స్ , మోసగాళ్ళ నుండి జగ్రత్తగా ఉండాలని, హార్డ్‌వర్క్, ప్రిపరేషన్ మెరిట్ ప్రకారం ఎంపికను నిర్ధారిస్తుందిన్నారు. టౌట్‌లు, ఏజెంట్‌లకు ఎలాంటి పాత్ర ఉండదున్నారు. అభ్యర్థులు ఏజెంట్లు, ఎజెన్సీల ద్వారా ఆకర్షించబడవద్దని అగ్నివీర్ జనరల్ అధికారి సూచించారు.

బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - కడప సిటీ : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు బకాయిలను వెంటనే చెల్లించాలని ఎపి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కంభం చిన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 11వ పిఆర్‌సి, రెండేళ్లకు సంబంధించిన ఎన క్యాష్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని తెలిపారు. జిపిఎఫ్ రుణాలు, ఎపిజిఎల్ఐసి బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఆరు నెలలకు ఒకసారి చెల్లించవలసిన డిఎలను దీపావళి కానుకగా అందించాలన్నారు. 12వ ఏర్పాటు చేసి తక్షణమే ఐఆర్‌ను అమలు చేయాలని పేర్కొన్నారు.

నూతన పాలసీలు రాష్ట్ర ప్రగతిని మారుస్తాయి

ప్రజాశక్తి-కడప అర్బన్

నూతన పాలసీలు రాష్ట్ర ప్రగతిని మారుస్తాయని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ అన్నారు. శుక్రవారం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా 6 నూతన పబ్లిక్ పాలసీలకు ఎపి కేబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా శుక్రవారం నగరంలోని ఆర్‌టిసి బస్టాండ్ అంబేద్కర్ కూడలి వద్ద విద్యార్థులు, యువతతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ మాట్లాడుతూ ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త అనే ఆలోచనతో కొత్త పాలసీలు తీసుకరావడం రాష్ట్ర ప్రగతిని మారుస్తాయనడంలో సందేహం లేదన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత, విద్యార్థులు, ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అక్షయ్ కుమార్ రెడ్డి, నాయకులు బిల్లా నవీన్, ఫరీద్, హర్ష శివానందరెడ్డి, వర్ధన్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఎఆర్ ఎఎస్‌పిగా రమణయ్య

ప్రజాశక్తి-కడప అర్బన్

నూతన అదనపు ఎస్‌పి (ఎఆర్)గా బి.రమణయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న అదనపు ఎస్‌పి ఎస్.ఎస్.వి కృష్ణారావు ఇంటెలిజెన్స్ విభాగానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో తిరుపతి జిల్లాలో అదనపు విధులు నిర్వర్తిస్తున్న బి.రమణయ్యని కడప జిల్లాకు వచ్చారు.

బిజెపి ఫాసిస్ట్ విధానాలకు బాబు, జగన్ బాసట

డిసెంబర్ 14, 15న సిపిఎం జిల్లా మహాసభలు
- జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

ప్రజాశక్తి - కడప అర్బన్

బిజెపి ఫాసిస్టు విధానాలకు బాసటగా సిఎం చంద్రబాబు, మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి ఉన్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ విమర్శించారు. శుక్రవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా 12వ మహాసభలు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగరంలో డిసెంబర్ 14,15, జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశంలో మొన్న జరిగిన 18వ సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్ర మోడీ బిజెపి తన సొంత బలాన్ని పూర్తిగా కోల్పోయిందని పేర్కొన్నారు. మిత్రపక్షాలైన టిడిపి, జెడియు, బాబు, నితీష్‌పై ఆధారపడ ఎన్‌డిఎ ప్రభుత్వం నడుస్తోందని గుర్తు చేశారు. బిజెపి ఫాసిస్ట్ విధానాలకు నాడు జగన్మోహన్ రెడ్డి అండగా నిలిస్తే, నేడు చంద్రబాబు నాయుడు బాసటగా ఉన్నారని ఎద్దేవ చేశారు. సొంత ప్రయోజనాల కోసం జగన్ జాడల్లోనే, బాబు మోడీ సర్కార్కు మద్దతు నడుస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను బాబు మోడీకి తాకట్టు పెడుతున్నారని, ఇది ప్రజలు ఎప్పటికీ క్షమించరన్నారు. నాడు జగన్ తన ఎంపీల బలాన్ని ప్రాజెక్టులకు నిధులు సాధించడానికి, కేంద్రంపై ఒత్తిడి లేకుండా బిజెపి పని సులభం చేశారని, నేడు చంద్రబాబు నాయుడు చేస్తున్న పని కూడా అదేనని, వీరి ఇరువురు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను బిజెపికి తాకట్టు పెట్టినవారుగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. మరోవైపు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన నటన చాతుర్యంతో తిరోగమన విధానాలైన ఆర్‌ఎస్‌ఎస్, విహెచ్ పి, బజరంగ్‌దళ్, బిజెపి, సనాతన ధర్మం పేరిట మళ్లీ దేశంలో, రాష్ట్రంలో మతవ్యవస్థను, కుల వ్యవస్థను, వర్ణ వ్యవస్థను, కుల వివక్షతను, స్త్రీ స్వేచ్ఛ హరణ, మైనార్టీలపై వివక్షత దాడులు పెంచేలాచే ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు వీరి అజ్ఞానాన్ని చూసి, విని, ముక్కున వేలు పెట్టుకుని చూస్తున్నారని చెప్పారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మానసిక అభివృద్ధిని, పురోగతిని, తిరోగమనం వైపు మళ్ళించాలని చూస్తే ఎప్పటికీ క్షమించరని హెచ్చరించారు. జిల్లా మహాసభల మొదటి రోజు ప్రదర్శన 'బహిరంగ సభ' నిర్వహిస్తామని, సిపిఎం జాతీయ రాష్ట్ర నాయకత్వం కడప బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. రెండవ రోజు 'ప్రతినిధుల మహాసభ'ల్లో కడప జిల్లా సమగ్ర అభివృద్ధి పై, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికై, పారిశ్రామిక అభివృద్ధి కోసం వ్యవసాయ సంక్షోభం నుంచి రైతాంగాన్ని వెలుపలకు తెచ్చే చర్యలపై, కార్మిక వర్గం పనికి తగ్గ వేతనం కోసం, విద్యార్థి, యువకుల ఉపాధి అవకాశాల అభివృద్ధికి, మహిళల స్వేచ్ఛ, భద్రత ప్రగతి కోసం మైనార్టీల రక్షణలకు 'సబ్ కమిటీ 'లు వేసి చర్చించి తీర్మానాలు చేస్తామన్నారు. భవిష్యత్తు మూడు సంవత్సరాలు ఉద్యమాల, పోరాటాల, కార్యక్రమాలు రూపొందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐ.ఎన్. సుబ్బమ్మ, ఎ.రామ్మోహన్, బి.మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాసులు రెడ్డి, బి.దస్తగిరి రెడ్డి పాల్గొన్నారు.

మహాసభల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్, కార్యదర్శివర్గ, కమిటీ సభ్యులు

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

స్థానిక గ్రామ రైతు సేవా కేంద్రంలో శుక్రవారం సమాచార హక్కు చట్టం - 2005 పై మండల, గ్రామస్థాయి అధికారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తులకు 30 రోజుల్లో సమాచారాన్ని పూర్తిస్థాయిలో ఇవ్వాల్సి ఉందని తెలిపారు. సెక్షన్ 4(1)(సి) ప్రకారం కార్యాలయం ఆవరణంలో సమాచార హక్కు బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో పౌర సమాచార, సహాయ, అప్పిలేట్ అథారిటీ అధికారుల పేర్లు, హోదా, మొబైల్ నంబర్లు కనిపించే విధంగా ప్రదర్శించాలని తెలియజేశారు. సమాచారం పూర్తిస్థాయిలో లేదా సంతృప్తి కలగని సమాచారం ఇవ్వని సందర్భాలలో సమాచారాధికారిపై జరిమానా, క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాచారం తెలుసుకోవడం ప్రజల హక్కు సమాచార హక్కు చట్టం ప్రకారం కోరిన సమాచారం అందుబాటులో లేకుంటే సంబంధిత శాఖల అధికారులకు సదరు దరఖాస్తు బదలాయించవచ్చు అన్నారు. రిజెక్ట్ చేసిన సందర్భాలలో కారణాలు తెలపాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో రైతు సేవ కేంద్రాల వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి : జడ్‌పి సిఇఒ

ప్రజాశక్తి-చెన్నూరు

గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతున్న జడ్‌పి సిఇఒ

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జడ్‌పి సిఇఒ ఓబులమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని కొక్కరాయపల్లి గ్రామంలో రూ. 13 లక్షలతో చేపట్టనున్న సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా తమ ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తుందని చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిధులను కేటాయించి, ఉన్న పనులు వేగవంతంగా అయ్యేలా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. వచ్చిన నిధులతో గ్రామ ప్రజలు, అధికారులు సమన్వయంతో పనులను నాణ్యతగా చేపట్టేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కిరణ్ మోహన్ రావు, టిడిపి నాయకులు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ జ్యోతి, సుధాకర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ ఉమామహేశ్వర్ రెడ్డి, పిఆర్ఎఇ మల్లికార్జునరావు, కార్యదర్శి శివ కుమార్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, రాంప్రసాద్ , సూర్య, ఐసిడిఎస్, సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు.

ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో ఎంపిడిఒ రాజశేఖర్‌రెడ్డి

పంచాయతీల అభివృద్ధిలో ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులే కీలకం

ప్రజాశక్తి-చక్రాయపేట

పంచాయతీల అభివృద్ధిలో వార్డు సభ్యులే కీలకమని ఎంపిడిఒ రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. భాగంగా మొదటి రోజు ఉపసర్పంచులు వార్డు మెంబర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో మురుగు కాలువలు, కుంటలు, వీధిలైట్లు, సిసి రోడ్ల మరమ్మతులు వంటి వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి విజయ్ కుమార్ నాయక్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **సిద్ధవటం :** ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పంచాయతీల అభివృద్ధిలో కీలక పాత్ర వహించాలని ఎంపిడిఒ షేక్ రాజమహమ్మద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పాలకవర్గ సభ్యులకు గ్రామ అభివృద్ధిపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి మొహతాజ్ యాస్మిన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. **చాపాడు :** మండల అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం ఉప సర్పంచులకు, వార్డు మెంబర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ర్ మాట్లాడుతూ వార్డు సభ్యులు స్థానికంగా సమస్యలను గుర్తించి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గ్రామాలలో వీధి దీపాలు, తాగునీటి సరఫరా, రోడ్లు, పారిశుధ్యం వంటి సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి పరిష్కరించాలన్నారు. అనంతరం గ్రామ పంచాయతీలో నిధులు, విధులపై ట్రైనర్ దేవేంద్రరెడ్డి, జానకిరామ్ సుబ్బరాయుడు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఒ రామానుజం, ఇఒపిఆర్‌డి రాధాకృష్ణ వేణి, పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచ్‌లు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.
కాశినాయన: గ్రామపంచాయతీ అభివృద్ధిలో వార్డు సభ్యులు, ఉప సర్పంచులు సహకరించాలని ఎంపిడిఒ మైథిలి పేర్కొన్నారు. గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక వెలుగు సమావేశంలో ప్రతి గ్రామపంచాయతీ నుండి ఇద్దరు వార్డు మెంబర్లు,ఉపసర్పంచ్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయ ఎఒ సీతారామిరెడ్డి, నర్సాపురం పంచాయతీ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, వార్డు సభ్యులు, ఉప సర్పంచులు పాల్గొన్నారు. **ముద్దనూరు :** గ్రామ పంచాయతీల అభివృద్ధిలో వార్డు సభ్యులు ముఖ్యమని ఎంపిడిఒ ముకుందరెడ్డి అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభా భవనంలో ఎంపిడిఒ ముకుందరెడ్డి అధ్యక్షతలో శుక్రవారం ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి వీరభద్రుడు, పరిపాలనాధికారి పరిపూర్ణ అరుంధతి, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీ నరసింహులు, విజయ భారతి, ఉప సర్పంచ్ దస్తగిరి, సిబ్బంది పాల్గొన్నారు. **చింతకొమ్మదిన్నె :** మండలంలోని ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిపిఒ రాజ్యలక్ష్మి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కూరాకు బాబు, ఇఒపిఆర్‌డి వెంకట సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, ప్రేమలత పాల్గొన్నారు. **సింహాద్రిపురం:** గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపిడిఒ కృష్ణమూర్తి, ఇఒపిఆర్‌డి పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎంపిడిఒ సభ భవనంలో మండలంలోని ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీలో ఉన్న ఆదాయ వనరులను గుర్తించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, చెత్త నుండి సంపద తయారీ పై దృష్టి సారించాలన్నారు. పంచాయతీ పరిధిలో సర్పంచ్ తర్వాత అత్యంత కీలకమైన వారు ఉప సర్పంచ్, వార్డు మెంబర్ లేనని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సింహాద్రిపురం పంచాయతీ ఇఒ వెంకట రాముడు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ఎంపి వైద్యుడు ఆకస్మిక మృతి

ప్రజాశక్తి -ఖాజీపేట

స్థానిక టీచర్స్ కాలనీకి చెందిన ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు లక్ష్మీనారాయణ (89) శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. కొన్నేళ్ల పాటూ ఖాజీపేటలో ఆర్ఎంపి వైద్యు నిగా ప్రజలకు సేవలందించారు. మృతి చెందడం పట్ల పలువురు విచారం వ్యక్తం చేశారు. ఎటువంటి లాభా పేక్ష లేకుండా గ్రామీ ణులకు వైద్య సేవలు అందించే వారని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యం కూడా చేస్తుండేవారు. ఆయన మృతి పట్ల ఆర్ఎంపి వైద్యుల ప్రతినిధుల సంఘం వారు ఘనంగా నివాళులు అర్పించారు. అంత్య క్రియలు శనివారం ఉదయం జరుగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - వేంపల్లె : కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ పేర్కొన్నారు. శుక్రవారం పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా వేంపల్లెలోని బిడ్డల మిట్టలో చేపట్టే సిమెంటు రోడ్డు నిర్మాణానికి టిడిపి నేతలు, అధికారులు కలిసి భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లతో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఆయా పనులు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులను మంజూరు చేశారని తెలిపారు. రూ 75 లక్షలతో ఆయా ప్రాంతాల్లో సిమెంటు రోడ్లతో పాటు ఆయా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. పనులు నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్లకు కోరారు. అలాగే షాదీఖానా సమీపంలో నిర్మిస్తున్న సిమెంటు రోడ్డుకు టిడిపి జిల్లా కార్యదర్శి సింగారెడ్డి రామాంజనేయులురెడ్డి, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ ఇఒ సుబ్బారెడ్డి, డిఇ సుధాకర్ రెడ్డి, ఉపాధి ఎపిఒ పార్వతి, పిఆర్ ఎఇ శ్రీనివాసులు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మా, టిడిపి మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, మహమ్మద్ ఇనాయతుల్లా, వేమా కుమార్, దణ్ణ రమేష్, పోతిరెడ్డి గోపినాథ్, అబ్దుల్, గఫార్ నసర్, నెల్లైర్ బాషా, శివ కృష్ణారెడ్డి, రెడ్డి కిషోర్, భాస్కర్ తోపాటు పలువురు టిడిపి నేతలు, సచివాలయం, ఉపాధి పథకం సిబ్బంది, పాల్గొన్నారు.
చక్రాయపేట : ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రవేశపెట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని చిలేకాంపల్లె గ్రామ బాట రామాంజనేయులురెడ్డి ఆధ్వర్యంలో మండల టిడిపి ఇన్‌ఛార్జ్ తాళ్లపల్లి మహేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు పల్లె పండగ కార్యక్రమం నిర్వహించారు. చిల కంపల్లె వడ్డేపల్లె నుంచి నారపరెడ్డి గారి పల్లె వరకు సిసి రోడ్డు నిర్మాణం పనికి భూమి పూజ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఒ రాజశేఖర్ విచ్చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో శంకర్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, శ్రావణ్ కుమార్ రెడ్డి, ఉపాధి సిబ్బంది, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవాలకు నట్టల నివారణ మందు

ప్రజాశక్తి - ముద్దనూరు : జీవాలకు నట్టల నివారణ మందు తాగించడం వల్ల ఆరోగ్యంగా ఉంటాయని కొత్తపల్లె, వెల్దుర్తి పశు వైద్యాధికారులు వాసా శ్రీనివాస, హిమబిందు అన్నారు. మండలంలోని తిమ్మాపురం, వెల్దుర్తి గ్రామాల్లో శుక్రవారం గొర్రెలు,మేకలకు సామూహిక నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవాలకు నట్టల నివారణ మందు తాగించడం వల్ల జీవాల కడుపులోని బద్దె పురుగులు, ఏలిక పాములు, నులి పురుగులు నివారి స్తాయి దన్నారు. దీంతో గొర్రెలు, మేకలో జీర్ణ శక్తి పెరిగి ఆరో గ్యంగా బరువు పెరుగుతాయన్నారు. సామూహిక నట్టల నివారణ కార్య క్రమం ఈ నెల 25 వరకు ఉంటుందన్నారు. గొర్రెల కాపరులు, యజమానులు జీవాలకు తప్పని సరిగా నట్టల నివారణ మందు తాగించాలని పశు వైద్యులు పేర్కొన్నారు.

ప్రజలపై ట్రూ అప్ ఛార్జీలు మోపొద్దు : పిసిసి

ప్రజాశక్తి-వేంపల్లె

మాట్లాడుతున్న తులసిరెడ్డి

టిడిపి కూటమి అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచం, ఇంకా తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాటలకు చేతలకు పొంతన లేకపోవడంతో పాటు వినియోగదారులను మోసం చేశారని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే జిఒ 22ను రద్దు చేస్తామని ఎన్నికల సందర్భంగా టిడిపి కూటమి హామీ ఇచ్చిందని కాని అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు దాటినా జిఒ 22ను రద్దు చేయలేదని విమర్శించారు. ట్రూ అప్ ఛార్జీల పేరుతో 2022-23కు రూ.8,114 కోట్లు, 2023-24కు రూ.11,826 కోట్లు అదనపు భారం విద్యుత్ వినియోగదారుల మీద వేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైనట్లు చెప్పారు. అధికారంలోకి వస్తే 20 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. నాలుగు నెలలు దాటినా 20 ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పోస్టు నాలుగు నెలలుగా ఖాళీగా ఉందని అందువల్ల ఉద్యోగాల నోటిఫికేషన్లు, షెడ్యూల్ విడుదల కావడం లేదని పేర్కొన్నారు. వాయిదా పడ్డ గ్రూప్ 1, 2 పరీక్షల నోటిఫికేషన్లు రాలేదన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ లేక పోవడంతో 21 రకాల పరీక్షలు పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. లక్షలాది మంది నిరుద్యోగ యువత వేల రూపాయలు ఖర్చు పెట్టి శిక్షణ తీసుకుంటూ నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. రాయలసీమను రత్నాల సీమ చేస్తానని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదమని చెప్పారు. 2023 డిసెంబర్ 4న కేంద్ర ప్రభుత్వం కడప జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక వాడకు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని మంజూరు చేయగా చంద్రబాబు ప్రభుత్వం 2024 సెప్టెంబర్ 24న జిఒ 56 ద్వారా అమరావతికి తరలించడం దుర్మార్గమైన చర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రూ అప్ ఛార్జీల భారం విద్యుత్ వినియోగదారుల మీద మోపవద్దని డిమాండ్ చేశారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే జిఒ 22ను రద్దు చేయాలని కోరారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పోస్టును వెంటనే భర్తీ చేసి నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిఒ 56ను రద్దు చేసి ఎంఎస్ఎంఇ సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని కడప జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక వాడలోనే కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు.

ఫ్యాకల్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అనిల్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె : ఆర్‌జెయుకెటి పరిధిలోని ఎపి ట్రిపుల్ ఐటీలో పని చేస్తున్న కాంట్రాక్టు ఫ్యాకల్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బొజ్జా అనిల్ కుమార్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో శ్రీకాకుళం, ఒంగోలు, నూజివీడు, ఇడుపులపాయి ట్రిపుల్ ఐటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఫ్యాకల్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో కాంట్రాక్టు అధ్యాపకులు అందరూ ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న అనిల్ కుమార్‌రెడ్డిని కాంట్రాక్టు ఫ్యాకల్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ కోటేశ్వరరావు(ఒంగోలు), ప్రధాన కార్యదర్శిగా తేజా కిరణ్, జాయింట్ సెక్రటరీగా నిర్మలా కుమారి, ఆర్గనైజేషన్ సెక్రటరీగా టీ. శివ కుమార్‌ను ఎన్నుకున్నారు.

రాష్ట్ర స్థాయి పెయింటింగ్‌లో 'నారాయణ' విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి -పులివెందుల రూరల్ : గత నెల నిర్వహించిన రాష్ట్రస్థాయి గ్రీన్ వరల్డ్ పెయింటింగ్ కాంపిటీషన్‌లో సుమారు కడప జిల్లాలోని అన్ని పాఠశాలలతోపాటు పులివెందులలోని నారాయణ పాఠశాల విద్యార్థులు కూడా హాజరయ్యారు. అందులో నారాయణ పాఠశాల విద్యార్థిని ఎ. దేశ్నశ్రీ మొదటి బహుమతి గెలుపొందింది. ఈ సందర్భంగా శుక్రవారం ఎజిఎం కిరణ్ కుమార్ రెడ్డి విద్యార్థినితోపాటు ప్రిన్సిపల్ హరితని, ఆర్ట్ టీచర్ రాజాను, అకడమిక్ డీన్స్ త్రివేణిని, భాస్కర్‌ను ఉపాధ్యాయులను అభినందించారు, విద్యార్థులను కేవలం చదువే కాకుండా పెయింటింగ్, క్రాఫ్ట్, మ్యూజిక్, డాన్స్, స్పోర్ట్స్ లాంటి వాటిల్లోనూ రాణించేలాగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆకాంక్షించారు.

ఎంపిడిఒగా వీరకిషోర్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -చాపాడు

చాపాడు మండల నూతన ఎంపిడిఒగా ఎ. వీర కిషోర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో ఎంపిడఒగా పని చేస్తూ బదిలీలలో భాగంగా చాపాడు మండలానికి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న శ్రీధర్ నాయుడు బదిలీపై మైదుకూరుకు వెళ్లిన విషయం తెలిసిందే. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తమను కలిసి తెలుపవచ్చని తెలిపారు.

కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె : వైసిపి ప్రభుత్వ పాలనలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల భవనాలను నాసిరకంగా పనులు చేపట్టారని, సంబంధిత కాంట్రాక్టర్లులపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కాంగ్రెసు పార్టీ జిల్లా కార్యదర్శి బాలం సుబ్బరాయుడు, పెండ్లిమర్రి మండల కన్వీనర్ మహబూబ్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలో వారు విలేకరులతో మాట్లాడుతూ రెండున్నరేళ్ల కిందట బాలుర పాఠశాల నిర్మించారని అప్పుడే పాఠశాల భవనాలు అన్ని కొద్ది పాటి వర్షానికి తరగతి గదులన్నీ నెమ్ము ఎక్కుతున్నాయాని చెప్పారు. పనులు నాసిరకంగా జరగడంతోనే తరగతి గదులన్నీ ఉరుస్తున్నాయని చెప్పారు. కోట్లాది రూపాయల ఖర్చు చేసి నాడు - నేడు కింద పనులు చేపట్టితే, అవి నాసిరకంగా ఉండడం శోచనీయం అన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే నాసిరక నిర్మాణం చేపట్టారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం అధికారులపై, కాంట్రాక్టర్లుపై చర్యలు తీసుకోవాలని కోరారు.

అద్దాలమర్రి బ్రిడ్జికి మరమ్మతులు

ప్రజాశక్తి - చక్రాయపేట : తుపాన్ ప్రభావంతో అద్దాలమర్రి క్రాస్ వద్ద ఉన్న తాత్కాలిక వంతెన గుంతలు పడి కొట్టుకుపోయే స్థితిలో ఉండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. శుక్రవారం వాహనదారులు మండల ఇన్‌ఛార్జి మహేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి దెబ్బతిన్న రోడ్డు మరమ్మతులు చేపట్టాలని టిడిపి నాయకులను ఆదేశించారు. రెండు రోజులుగా శ్రమించి దెబ్బతిన్న రోడ్డును ట్రాక్టర్లతో మట్టిని తరలించి జెసిబి సాయంతో దెబ్బతిన్న రోడ్డు పనులను పూర్తి చేశారు. దీంతో వేంపల్లి నుంచి కదిరికి వెళ్లే వెళ్లే వాహనదారుల రాకపోకలకు సుగుమమైంది. మండల ఉపాధ్యక్షులు ఎద్దుల చంద్ర, శంకర్ రెడ్డి, పట్టం అశోక్, యోగేశ్వర్ రెడ్డి, శ్రావణ్ కుమార్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, అమర్‌నాథ్, పూర్ణ కిషోర్ దగ్గరుండి రోడ్డు పనులను పూర్తి చేశారు.

అద్దాలమర్రి బ్రిడ్జిపై చేపడుతున్న మరమ్మతులు

నష్టపరిహారం అందేలా చూస్తాం

ప్రజాశక్తి - చాపాడు : నేషనల్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవేలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూస్తామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి. వెంకటపతి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని అల్లాడుపల్లె, సోమాపురం సచివాలయాల్లో భూములు కోల్పోయిన రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ విడతలో రోడ్డుకు భూములు పోయిన రైతులకు కొంతమందికి పరిహారం మంజూరు కాలేదన్నారు. అటువంటి రైతులను గుర్తించేందుకు గ్రామసభలను ఏర్పాటు చేశామన్నారు. రైతుల వివరాలను సేకరిస్తున్నామని, ఎవరైనా పేర్లు నమోదు కాని వారు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. కొం తమంది రైతులు తమ భూములు కోల్పోయినా పరిహారం అందలేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. రోడ్డు ఏర్పాటులో బోర్లు, చెట్లు తొలగిస్తున్నారని వాటికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి రామాకుమారి, నేషనల్ హైవే తహశీల్దార్ సుధాకర్, కలెక్టర్ కార్యాలయం డిటి లక్ష్మీనారాయణ, ఆర్ఐ శివ శంకర్ రెడ్డి, విఆర్ఒలు, సర్వేయర్‌లు రైతులు పాల్గొన్నారు.

రేపు బిసి సమాఖ్య సమావేశం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్): స్థానిక నందిని మార్కెట్‌లో ఈనెల 20న సాయంత్రం బిసి సమాఖ్య జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు కార్య నిర్వహణ అధ్యక్షుడు గొడుగు గురప్ప, రామారావు పేర్కొన్నారు.శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ జనరల్ బాడీ సమావేశంలో గతంలో చేసిన తీర్మానాలు, పునర్నిర్మాణం, కొత్త పాలకవర్గాన్ని ఎన్నుకోవడం వంటి వాటిపై చర్చిస్తామన్నారు. సమైక్య నాయకులు కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

విద్యార్థులకు సహకరించాలి

ప్రజాశక్తి - వేంపల్లె : విద్యార్థులకు చదువులో ఉన్న సమస్యలను అధిగమించేందుకు ఉపాధ్యాయులు సహకరించాలని ఎంఇఒ జాఫర్ సాదిక్ పేర్కొన్నారు. శుక్రవారం డిస్లెక్సియా మాస వారోత్సవం సందర్భంగా స్థానిక భవిత కేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిస్లెక్సియాలో పదాలను సరిగా పలకకపోవడం, రాయకపోవడం, తొందరగా చదవలేకపోవడం, మనస్సులో చదవలేకపోవడం, వేరే వాళ్ళు చదువుతుంటే అర్థం చేసుకోలేక పోవడం లాంటి సమస్యలు విద్యార్థుల్లో ఉంటాయాని చెప్పారు. సాధారణంగా చదవగలిగిన దానికన్నా తక్కువగా చదివేలా చేసే ఒక వ్యాధి లాంటిదని అన్నారు. అందరిలాగే నేర్చుకోవాలనే తపన కూడావారికి ఉంటుందని చెప్పారు. అలాంటి సమస్య ఉన్న విద్యార్థులను ఉపాధ్యాయులు గుర్తించి మనోధైర్యం నింపాలని కోరారు. కార్యక్రమంలో ఎంఇఒ- 2 స్టాలిన్, ఐఇఆర్‌టిలు యశోధ, సుజాత, ఎంపిపిఎస్ హెచ్‌ఎం రాజేశ్వరి, ఉపాధ్యాయురాలు సుకన్య, ఉమామహేశ్వరి, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

బిటెక్ చదివే ప్రతి విద్యార్థీ సింపోజియంలో పాల్గొనాలి

ప్రజాశక్తి- ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రూరల్ పరిధిలోని సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం జాతీయస్థాయి టెక్నికల్ సింపోజియం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి మాట్లాడుతూ బిటెక్ చదివే ప్రతి విద్యార్థీ సింపోజియంలో పాల్గొనడానికి అర్హులన్నారు. ఈవిధ ప్రాంతాల కళాశాలల నుంచి 639 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. అన్ని బ్రాంచీల విద్యార్థులకు సంబంధించిన టాపిక్స్‌పై పేపర్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్, కోడింగ్ కాంటెస్ట్ పై ఈవెంట్ నిర్వహించి సర్టిఫికెట్స్‌తో పాటు బహుమతులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెఎన్‌టియు అకాడమిక్ ఆడిట్ డైరెక్టర్ ఎ. సురేష్ బాబు, న్యాయ నిర్ణేతలుగా ప్రొఫెసర్ జి జయ చంద్రారెడ్డి, డాక్టర్ ఎస్ కిరణ్, డాక్టర్ ప్రదీప్ కుమార్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ గౌస్ పీర్ వ్యవహరించాలన్నారు. ప్రొఫెసర్ మాట్లాడుతూ బిటెక్ చదివే ప్రతి విద్యార్థికి ప్రాక్టికల్ నాలెడ్జి ప్రాముఖ్యమైందని, వేర్వేరు కళాశాల విద్యార్థుల ఈ వేదిక ద్వారా నాలెడ్జి పాలుపంచుకోవాలన్నారు. కళాశాల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో టెక్నాలజీ పై యుద్ధం చేయాలని అప్పుడే మంచి ఫలితాలు సాధిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రెడ్డి హెచ్‌ఒడిలు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న డిఎస్‌పి రాజేంద్రప్రసాద్, సిఐ సయ్యద్ హాసం

మానవ అక్రమ రవాణా నిర్మూలన పోస్టర్ విడుదల

ప్రజాశక్తి - చాపాడు

అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం మైదుకూరులో నిర్వహించే వాక్ ఫర్ ఫ్రీడమ్ కార్యక్రమంలో భాగంగా మానవ అక్రమ రవాణా నిర్మూలన పోస్టర్లను మైదుకూరు డిఎస్‌పి రాజేంద్ర ప్రసాద్, పట్టణ సిఐ సయ్యద్ హాసం కలసి డిఎస్‌పి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ పుట్టిన పసికందు నుంచి వృద్ధుల వరకు అన్ని రకాల వయసులో వారు అక్రమ రవాణాకు గురవుతున్నారన్నారు. బానిసత్వాన్ని అంతంచేసినప్పుడే ప్రజలందరూ స్వేచ్ఛగా జీవించగలుగుతారని పేర్కొన్నారు. చేయి చేయి కలిపి మానవ అక్రమ రవాణా లేని సమాజాన్ని స్థాపించాలన్నారు. ఎవరైనా మానవ అక్రమ రవాణా గుర్తైతే 1098, 181 హెల్ప్ లైన్ నెంబర్ ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వాగ్దానం శివశంకర్, ములపాకు నాగేశ్వర్ రెడ్డి, ఉపేంద్ర, సుబ్బు,సతీష్ బాబు పాల్గొన్నారు.

చిన్నారి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వేంపల్లె

చిన్నారి తల్లిదండ్రులకు ఆర్థిక సాయం చేస్తున్న దాతలు

స్థానిక బిడ్డల మిట్టలో నివాసం ఉంటున్న చిన్నారి రషీదా కిడ్నీ వ్యాధితో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న ఆటో ఫైనాన్స్ మేనేజర్ చాగలేటి వెంకటేష్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫయాజ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నామానాగరాజు, పెండ్లిమర్రి మండల కన్వీనర్ మహబూబ్‌బాషా శుక్రవారం బాధితురాలి ఇంటికి వెళ్లి పరామర్శించారు. చిన్నారి తల్లిదండ్రులు మహమ్మద్, షేక్సునాకు రూ. 21 వేల ఆర్థిక సాయం అందించారు. మహమ్మద్ ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతని కుమార్తె రషీదా పుట్టిన రెండేళ్ల నుంచి కిడ్నీలు పాడైపోయాయి. అప్పటి నుంచి డయాలసీస్ చేస్తున్నారు. ఆర్థిక స్థోమత అంతంత మాత్రంగానే డయాలసీస్ చేయడానికి కూడా కష్టంగా ఉండడంతో ఆర్థిక సాయం కోసం ఎదురు చూస్తు న్నారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి నిరుపేద కుటుంబాన్ని ఆదు కోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని టిడిపి, కాంగ్రెస్ నాయకులు కోరారు. దాతలు 7995043294 నెంబర్‌కు ఫోన్‌పే ద్వారా ఆర్థిక సాయం చేయాలని కోరారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో కె. రాజా ఉన్నారు.

ఆరోగ్యానికి ఆకుకూరలు శ్రేయస్కరం

ప్రజాశక్తి -ఖాజీపేట

ప్రతి ఒక్కరూ ఆకుకూరలు తినాలని, దీనివల్ల రక్తహీనతను నివారించవచ్చని స్త్రీ,శిశు సంక్షేమ శాఖ సిడిపిఒ శ్రీదేవి, పర్యవేక్షకురాలు జహ్రాబి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చెముళ్లపల్లె అంగన్వాడీ కేంద్రంలో ఆకుకూరలు, మునగాకు పై గర్భిణులు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజూ మునగాకును విరివిగా వాడటం వల్ల 300 రకాలకు పైగా వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు అని వివరించారు. ప్రాణాంతకమైన కేన్సర్‌ను సైతం తగ్గించే గుణాలు మునగాకులో మెండుగా ఉన్నాయని, ప్రోటీన్స్ క్యాల్షియం అధిక మోతాదులో లభిస్తాయన్నారు. మునగాకు రసాన్ని పాలలో కలిపి పిల్లలకు అందిస్తే ఎముకలు పటిష్ఠంగా తయారవుతాయన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ముంతాజ్ బేగం, పార్వతి, నాగమణి, ఎస్తేరు రాణి తదితరులు పాల్గొన్నారు. **సింహాద్రిపురం:** గర్భిణులు, బాలింతలు మునగాకు తినడం వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వసంత పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కోరగుంటపల్లి అంగన్వాడీ కేంద్రంలో సామాజిక వేడుకలు భాగంగా మునగాకు ప్రత్యేకతను వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

దుకాణాల వద్ద సిసి కెమెరాలను అమర్చుకోండి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణంలోని స్వర్ణకారుల దుకాణాల వద్ద సిసి కెమెరాలను అమర్చుకోవాలని పట్టణ సిఐ జీవన్ గంగానాథ్ బాబు, ట్రాఫిక్ సిఐ హాజీవల్లి, ఎస్ఐ నారాయణ సూచించారు. శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో స్వర్ణకారులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐలు మాట్లాడుతూ స్వర్ణకారులు తప్పకుండా వారి దుకాణాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఏవైనా అనుకోని సంఘటనలు జరిగినా లేదా దుకాణంలో దొంగతనాలు సంభవించిన సిసి కెమెరాలు ఉండడం వల్ల దొంగలను, ఇతర సంఘటనలో పాల్గొన్న వ్యక్తులను చాలా సులువుగా గుర్తించడానికి అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి ప్రతి దుకాణం వద్ద స్వర్ణకారులు తప్పకుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్వర్ణకారులు పాల్గొన్నారు.

సొంత పాల డెయిరీపై సమాధానం చెప్పాలి

ప్రజాశక్తి - వేంపల్లె : టిటిడికి సొంత పాల డెయిరీ ఏర్పాటుపై కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలని బిసివై పార్టీ పులివెందుల ఇన్‌ఛార్జ్ నిర్మలా యాదయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం వేంపల్లెలో ఆమె మాట్లాడుతూ బిసివై పార్టీ అధ్యక్షులురామచంద్ర యాదయ్ 1000 గోవులను దానంగా ఇస్తామని చెప్పారన్నారు. వాటిపై ప్రభుత్వం స్పందించక పోవడం శోచనీయం అన్నారు. పాల డెయిరీ ఏర్పాటు చేయడం వల్ల ప్రసాదాలు, లడ్డూలో ఎలాంటి కల్తీలు జరిగేందుకు అవకాశం ఉండదని చెప్పారు. తమ అధ్యక్షుడు విరాళంగా ఇస్తున్న వెయ్యి గోవులను స్వీకరించి టిటిడి ఆధ్వర్యంలో పాల డెయిరీని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు.

రాజశ్రీ కమలాపురం జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No. 125/2011

1. శిరిగిరెడ్డి శ్రీరామిరెడ్డి, చనిపోయినందున వార్సురీత్యా వారసులు
2. శిరిగిరెడ్డి పార్వతమ్మ,W/o లేట్ శ్రీరామిరెడ్డి, 77సం॥లు,
3. సుదా రాజేశ్వరి, W/o సుబ్బనారాయణరెడ్డి, D/o లేట్ శిరిగిరెడ్డి శ్రీరామిరెడ్డి, 60సం॥లు, శంకరాపురం, కడప సిటి.
4. శిరిగిరెడ్డి నాగార్జున రెడ్డి, S/o లేట్ శ్రీరామిరెడ్డి, 57 సం॥లు,
5. సుంకిరెడ్డి లక్ష్మీకాంతమ్మ, W/o మనోహర్‌రెడ్డి, D/o లేట్ శిరిగిరెడ్డి శ్రీరామిరెడ్డి, 54 సం॥లు, డోర్‌నెం. 2/31, క్రాంతి నగర్, యర్రగుంట్ల.

2 మరియు 4 వాదులు, డోర్‌నెం.3/262, శ్రీరాములపేట, యర్రగుంట్ల.

...వాదులు

Vs

3. కదిరి చిన్నకుళ్ళాయిరెడ్డి, S/o లేట్ గంగిరెడ్డి, 49 సం॥లు, డోర్‌నెం.2/85, యర్రగుంట్ల.
11. కదిరి కుళ్ళాయమ్మ, D/o లేట్ నడిపి కుళ్ళాయిరెడ్డి, 32 సం॥లు,
12. కదిరి శ్రీలత, D/o లేట్ నడిపి కుళ్ళాయిరెడ్డి, 30 సం॥లు, ఇద్దరూ డోర్‌నెం.2/74, యర్రగుంట్ల.

...3,11 మరియు 12 ప్రతివాదులు

దావా సమన్

దావాలోని వాదులు మీ పైన మిగతా ప్రతివాదులు పైన దావా విక్రయ అగ్రిమెంటును గురించి దావా దాఖలు చేసినారు. అట్టి దావాలో మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్నయెడల 22.10.2024వ తేదీన పగలు గం.10.30 ని॥లకు హాజరై తెలుపుకోవలయును, లేనంతట మీ పరోక్షమున దావా తీర్మానించబడును.

సి.సుదర్శనరెడ్డి,
బి.శ్రీనివాసుల రెడ్డి
అడ్వకేట్స్, ప్రొద్దుటూరు.

IN THE COURT OF THE HON'BLE III Addl. JUNIOR CIVIL JUDGE, KADAPA
I.A.No. 673/2023
O.S.No. 998/2023

1. Basireddy Ramaiah Gari Subhadramma, W/o Basireddy Ramaiaha Gari Venkata Subbareddy, Aged about 82 years, Hindu, R/at D.No. 1/437-1, Marati Street, Kadapa City.
2. Basireddy Suguna, W/o Basireddy Ramaiah gari Chandra Mohan Reddy, aged about 52 years, Hindu, R/at D.No.1/437-1, Marati Street, Kadapa City.

...Petitioners/Plaintiffs

Vs

1. Obulreddy, Nageswar Reddy, S/o Rama Subba Reddy, Hindu, aged 47 years, PlotNo.4/38, Bayanapalli (V), Hamlet of Chinnapalli (V), Kamalapuram (M), Kadapa Dist.
2. Kopparthi Prathap Reddy, S/o Konda Reddy, Hindu, Aged about 65 years, Plot D.No.39/26, Society Colony, Near Ayyappaswamy Temple, Kamalapuram Town and Mandal, Kadapa.

...Respondents No.3,4/Defendants No.3,4

3,4 ప్రతివాదులకు నోటీసులు

పై పిటిషన్‌లోని పిటిషనర్ ప్రతివాదులైన మీపైన పిటిషనర్‌కు సంబంధించిన ఆస్థిని ఆక్రమించుకోరాదని పై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్ 21.10.2024 తేదీన వాయిదా వున్నది. సదరు వాయిదా తేది నాటికి నీమైనా ఆక్షేపణ ఉన్న ఎడల 21.10.2024 తేదీన ఉదయం 10.30 గం.లకు మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరై ఆక్షేపణ తెలుపుకొనవలయును. లేనంతట మిమ్మల్ని పరోక్షముగా తీర్పు తీర్మానించబడును.

//By Order of the Court//
V.RAMA MOHAN,
K.RAMA MOHAN,
B.N. AKBAR ALIKHAN
Advocates, Kadapa.

IN THE COURT OF THE HON'BLE III Addl. JUNIOR CIVIL JUDGE, KADAPA
I.A.No. 674/2023
O.S.No. 998/2023

1. Basireddy Ramaiah Gari Subhadramma, W/o Basireddy Ramaiaha Gari Venkata Subbareddy, Aged about 82 years, Hindu, R/at D.No. 1/437-1, Marati Street, Kadapa City.
2. Basireddy Suguna, W/o Basireddy Ramaiah gari Chandra Mohan Reddy, aged about 52 years, Hindu, R/at D.No.1/437-1, Marati Street, Kadapa City.

...Petitioners/Plaintiffs

Vs

1. Obulreddy, Nageswar Reddy, S/o Rama Subba Reddy, Hindu, aged 47 years, PlotNo.4/38, Bayanapalli (V), Hamlet of Chinnapalli (V), Kamalapuram (M), Kadapa Dist.
2. Kopparthi Prathap Reddy, S/o Konda Reddy, Hindu, Aged about 65 years, Plot D.No.39/26, Society Colony, Near Ayyappaswamy Temple, Kamalapuram Town and Mandal, Kadapa.

...Respondents No.3,4/Defendants No.3,4

3,4 ప్రతివాదులకు నోటీసులు

పై పిటిషన్‌లోని పిటిషనర్ ప్రతివాదులైన మీపైన పిటిషనర్‌కు సంబంధించిన ఎవరికి పరాధీనము చేయకూడదని పైపిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్ 21.10.2024 తేదీన వాయిదా వున్నది. సదరు వాయిదా తేది నాటికి నీమైనా ఆక్షేపణ ఉన్న ఎడల 21.10.2024 తేదీన ఉదయం 10.30 గం.లకు మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరై ఆక్షేపణ తెలుపుకొనవలయును. లేనంతట మిమ్మల్ని పరోక్షముగా తీర్పు తీర్మానించబడును.

//By Order of the Court//
V.RAMA MOHAN,
K.RAMA MOHAN,
B.N. AKBAR ALIKHAN
Advocates, Kadapa.

IN THE COURT OF THE HON'BLE III Addl. JUNIOR CIVIL JUDGE, KADAPA
O.S.No. 998/2023

1. Basireddy Ramaiah Gari Subhadramma, W/o Basireddy Ramaiaha Gari Venkata Subbareddy, Aged about 82 years, Hindu, R/at D.No. 1/437-1, Marati Street, Kadapa City.
2. Basireddy Suguna, W/o Basireddy Ramaiah gari Chandra Mohan Reddy, aged about 52 years, Hindu, R/at D.No.1/437-1, Marati Street, Kadapa City.

...Plaintiffs

Vs

1. Obulreddy, Nageswar Reddy, S/o Rama Subba Reddy, Hindu, aged 47 years, PlotNo.4/38, Bayanapalli (V), Hamlet of Chinnapalli (V), Kamalapuram (M), Kadapa Dist.
2. Kopparthi Prathap Reddy, S/o Konda Reddy, Hindu, Aged about 65 years, Plot D.No.39/26, Society Colony, Near Ayyappaswamy Temple, Kamalapuram Town and Mandal, Kadapa.

...Defendants No.3,4

3,4 ప్రతివాదులకు సమన్లు

పై దావాలోని వాది ప్రతివాదులైన మీపైన Declaration of our Right and for Annulment of Allegal Sale deeds కొరకు దావా వేసి ఉన్నారు. సదరు దావా అనగా 21.10.2024 తేదీన వాయిదా వున్నది. సదరు వాయిదా తేది నాటికి నీమైనా ఆక్షేపణ ఉన్న ఎడల 21.10.2024 తేదీన ఉదయం 10.30 గం.లకు మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరై ఆక్షేపణ తెలుపుకొనవలయును. లేనంతట మిమ్మల్ని పరోక్షముగా తీర్పు తీర్మానించబడును.

//By Order of the Court//
V.RAMA MOHAN,
K.RAMA MOHAN,
B.N. AKBAR ALIKHAN
Advocates, Kadapa.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE: KADAPA
I.A.No. 1239 of 2024 in
A.S.No. of 2024

Between:
Cherukuru Nagur Son of Peeraiah, aged about 56 years, Hindu, resident of D.No.3/422, Sai Kuteer Road, Proddatur Town, Kadapa District.

...Petitioner/Appellant

And

3. Desireddy Rama Devi, Wife of Subba Rami Reddy, Hindu, aged about 43 years, House wife, residing at Kapu Street, Porumamilla Town and Mandal, Kadapa District.
4. Veeramreddy Krishna Kumari, Wife of Rama Subba Reddy, Hindu, aged about 40 years, House wife, residing at Kapu Street, Porumamilla Town and Mandal, Kadapa District.
5. Peddireddy Jagan Mohan Reddy, Son of Late Venkata Reddy, Hindu, aged about 35 years, Pharmaceutical research, Plot No.A201, Chandresh Avenue, Lodha Heaven, Dombivili (East) Mumbai-421201, Maharashtra State.
9. Bojja Kiran, Son of Late Bojja Rajanna, aged about 33 years, Hindu, Cooli
10. Bojja Mariya Ratnamma, Wife of Late Bojja Rajanna, aged about 56 years, Hindu, Household,
11. Bojja Mariyamma, Daughter of Late Bojja Rajanna, aged about 22 years, Hindu, Household,
12. Bojja Bharathi, Daughter of Late Bojja Rajanna, aged about 26 years, Hindu, Household,
13. Bojja Velaggine, Daughter of Late Bojja Rajanna, aged about 30 years, Hindu, Household,
Nos. 9 to 13 are resident of Kappadapalli Village, Tekurpet (P), Porumamille Mandal, Kadapa District.

ప్రతివాదులకి నోటీసు

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాదులు హాజరు నిమిత్తము తేదీ. 01/11/2024 ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలయును లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
యం.సురేష్‌కుమార్
అడ్వకేట్, కడప. సెల్: 8500271919.